7 వ తేదీ న "దిశ పోలీస్ స్టేషన్"ముఖ్యమంత్రి చే ప్రారంభం.డి.జి.పి-గౌతమ్ సావంగా.

. ..... రాజమహేంద్రవరం,ఫిబ్రవరి-05:మహిళ సంరక్షణ కొరకు తొలిసారిగా "దిశ పోలీస్ స్టేషన్"ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతమ్ సావాంగా తెలిపారు.బుధవారం ఆయన రాజమహేంద్రవరం విచ్చేస సందర్భంగా తొలిసారిగా ఫిబ్రవరి 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి "దిశ పోలీస్ స్టేషన్"ప్రాంభించ నున్న సందర్భంగా ఆ పోలీస్ స్టేషన్ ను డి.జి.పి.పరిశీలించారు.నగరంలో జంపేట ప్రాంతంలో దిశ పోలీస్ స్టేషన్ పరిశీలించిన  అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేయడం,మహిళలకు రక్షణ కల్పించుటకు,మహిళలు ఇతర ఇబ్బందులు పడకుండ మహిళలకు పూర్తి రక్షణ కలిపించటం కొరకు ఇటువంటి పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందిని అన్నారు.రాష్ట్రంలో లో 18 దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందిని అన్నారు.వీటిలో 5 పోలీస్ స్టేషన్లు నగర ప్రాంతంలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది విశాఖపట్నం,రాజమహేంద్రవరం,విజవాడ,గుంటూరు,తిరుపతి లలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.దిశ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో నే కాకుండ దేశంలో కూడా ఇదే తొలిసారిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2020 సం"మహిళా రక్షణ గా ప్రకటించటం జరుగుతుందని అన్నారు.దిశ చట్టం లో ఒక వారంలో ఇన్వెస్టిగేషన్ చేయడం,3 వారాలలో ట్రయిల్ వేయడం వంటివి చట్టంలో పేర్కొవడం జరిగిందని అన్నారు.ఈ స్టేషన్లలో పూర్తి సిబ్బందిని కూడా నియమించడం జరుగుతుని అన్నారు.ప్రత్యేక లాబ్ లు,ప్రత్యేక పి.పి.లు కూడా ఉంటారని అన్నారు.అనంతరం నన్నయ్య విద్యలయం లో మహిళలు యాప్ ముఖ్యమంత్రి విడుదల చేస్తారని,దిశ పోలీస్ సిబ్బందికి ట్రైనింగ్ కార్యక్రమం కూడా ప్రారంభిస్తారని తెలిపారు.కార్యక్రమంలో డి.జి.పి.కూడా నన్నయ్య విశ్వవిద్యాలయం వి.సి.ఎమ్.జగన్నాథ్ రావు, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా  ఎస్.పి.షిమోషీ బాజిపై,తూర్పుగోదావరి జిల్లా ఎస్.పి.అద్నాన్ నాయీమ్ హస్మి,అదనపు ఎస్.పి.లు శ్రీమతి లలిత మాధురి,మురళి కృష్ణ,రమణా రావు,డి.ఎస్.పి.లు రవి కుమార్,శ్రీనివాస రెడ్డి,సంతోషం కుమార్,సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ఎల్.స్వర్ణ లత,అసిస్టెంట్ డైరెక్టర్ జి.మనోరంజన్ తదితరులు పాల్గొన్నారు.